తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
17 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :



## హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ
# జాప్యం ప్రభుత్వానిదే

- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- బీజపూర్ రహదారిపై అధికారులు నిర్లక్ష్యం ఈఐఏ రిపోర్ట్ సబ్మిట్ చేయని అధికారులు



**చేవెళ్ల, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు జాప్యం ప్రభుత్వానిదేనని, విస్తరణపై అడుగడుగునా అబద్ధాలే ప్రచారం చేస్తూ కాలయాపన చేస్తూండడంతో రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదని బిఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకుడు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సోమవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, దేశమొల్ల ఆంజనేయులు, పెద్దోళ్ల ప్రభాకరతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్-బీజాపూర్ 163 జాతీయ రహదారి టీఎస్పీఏ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు ఆలస్యానికి కారణం ప్రభుత్వం అధికారులదేనన్నారు. హైదరాబాద్ బీజాపూర్ రహదారి విస్తరణపై అడుగన అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలయాపన చేస్తూ వస్తుండడంతో రోడ్డు ప్రాంతంలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో జరుగుతున్న ప్రాణనష్టాలను చూసి ఉద్యమించేందుకు ముందుకు వచ్చానని ఇది రాజకీయం కాదన్నారు. దీనిపై జరుగుతున్న ప్రచారం గురించి నేనే స్వయంగా తెలుసుకునేందుకు ఈనెల 13న చెన్నై ఎన్జీటీలో ఉన్న కేసు విచారణకు కొంతమంది నాయకులు కలిసి వెళ్లి అసలు నిజాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎన్జిటి కోర్టులో జరిగిన వాదనలో కేసు విచారణ వివరాలను బట్టి చూస్తే ఈ రోడ్డు నిర్మాణంలో జాప్యం ప్రభుత్వంది, అధికారులనని స్పష్టంగా అర్థమైందన్నారు. అధికారులు ఎన్జీటీ కోర్టు అడిగిన సరైన నివేదికలో అందించకపోవడంతో ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పటివరకు సరైన రిపోర్టులు ఇవ్వలేదని వారు సమర్పించాలని ఎన్జీటీ కోర్టు కోరడం జరిగిందన్నారు. ఈరోజు రేపు వచ్చే తీర్పులో కూడా అదే స్పష్టత ఉందని వస్తుందని అనుకుంటున్నామని,

మిగితా 2లో



## ప్రజా వినతులను సత్వరమే
# పరిష్కరించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (జనంసాక్షి):**
ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు

మిగితా 2లో



మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్, బిజెపి శ్రేణులు

## ప్రశాంతంగా ముగిసిన
# గ్రూప్ -2 పరీక్షలు

**మొయినాబాద్, డిసెంబర్ 16 (జనం సాక్షి):**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు ఆదివారం,సామవారం రెండు రోజుల పాటు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో గల గండిపేట ఎన్టీఆర్ కుటీరం పాఠశాలలో, చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో, కేఎల్ యూనివర్సిటీ అజీజ్‌నగర్‌లో పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా రెండవ రోజు హిమాయత్‌నగర్‌లోని చైతన్య డిమ్ టూబీ ఇంజనీరింగ్ కళాశాలలో 600 మందికి గాను 169 మంది హజరైయ్యారు. విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 960 మందికి గాను 259 మంది హజరు కాగా అమ్మాపూర్ చౌరస్తాలోని జోగిన్పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 816 మందికి గాను 204 మంది హజరుకాగా, అజీజ్‌నగర్‌లో సమీపంలోని కేఎల్హాచ్ డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో 720 మందికి గాను 183 మంది హజరైయ్యారు. ఆయా కళాశాలల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు పోలీసులు కబడ్బీందీగా విధులు నిర్వహించారు.

## మహిళల ఆరోగ్యమే..
# సమాజ భవిష్యత్తు



### - చైర్మన్ సిద్ధార్థ రెడ్డి

- హెూలి మేరీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య అవగాహన కార్యక్రమం

**కీసర డిసెంబర్ 16(జనం సాక్షి):**
కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం హెూలి మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో, కళాశాల సెక్రటరీ డా.అరిమంద విజయ

మిగితా 2లో

# హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు జాప్యం ప్రభుత్వానిదే

అనుకూలంగా వస్తే సరిపోతుంది కాబట్టి మళ్ళీ అదే రిపోర్టులు ఇవ్వాలని ఇవ్వాలని విధంగా తీర్పు వస్తే మాత్రం రోడ్డు విస్తరణ పనుల్లో ఇప్పట్లో జరిగే అవకాశం ఉండదు అన్నారు. ఒకవేళ వచ్చిన కాంట్రాక్టర్ పాత రేటు ప్రకారం పని చేసే అవకాశం లేదు. మళ్లీ ఇపుడున్న ధరల ప్రకారం రిటెండర్ వేసే అవకాశం ఉందన్నారు.

**163 జాతీయ రహదారి విస్తరణపై ఉద్యమించేందుకు సిద్ధం**

బీజాపూర్ హైదరాబాదు రోడ్డు విస్తరణపై ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నాం ఎన్జీటీ కోర్టు తీర్పును బట్టి ఈ రోడ్డు విస్తరణ పై ఉద్యమించేందుకు సన్నద్ధమవుతున్నాం అని అన్నారు. పార్టీలకు అతీతంగానే ఈ ప్రాంతంలో ప్రజలు ప్రాణాలు పోకుండా ఉండేందుకు పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఈ రోడ్డు ప్రారంభం నుంచి ఇప్పటివరకు అన్ని అబద్ధాలు ప్రచారం చేస్తూ వచ్చారని ఆయన మండిపడ్డారు. 2017 లోని మంజూరు అయిందని అబద్ధమని, ఈ రోడ్డు రాష్ట్ర రోడ్డు నుంచి జాతీయ రోడ్డు కోసం 2017 లో తీసుకున్నారు. దీనికి సంబంధించిన డిపిఆర్ లో సర్వేలు అన్నీ 2018-19 లోనే చేపట్టారు, 2021 లో ఈ రోడ్డు జాతీయ రహదారిగా మారిందని, దీనికి నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించి ఎందుకు రూ.928 కోట్లు నిధులు విడుదల చేసినట్లు అప్పటికే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పూర్తి నిదర్శనం అన్నారు. అప్పటినుంచి టెండర్లు పిలిచేందుకు ఆలస్యం జరిగిందని, టెండర్ల తర్వాత 2022లో సేవ్ బనియన్స్ పేరుతో కొందరు ఎన్జీటీ ఆశ్రయించినట్టు తెలిపారు. 2023 నవంబర్ లో ఎన్జీటీ క్లియర్ గా ఎలాంటి పనులు చేపట్టొద్దని డైరెక్షన్ ఇచ్చింది అన్నారు. కానీ ఇప్పటివరకు ఈ ప్రాంతం ఎమ్మెల్యే, ఎంపీ ఎలాంటి అడ్డంకులు లేవు రోడ్డు పనులు క్లియరెన్స్ వచ్చిందని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. అప్పుడు రోడ్డు నాలుగు నెలల సమయం ఇచ్చి దీనిపై ఈఐఏ రిపోర్టు ఇవ్వాలని కోరిందని ఇప్పటివరకు జడ్జిమెంట్లో ఉందన్నారు. అప్పటినుంచి ఏడాది కాలం అవుతున్న ఇప్పటివరకు ఈ రిపోర్టును ప్రభుత్వం కానీ అధికారులు కానీ కోర్టుకు సమాధానం ఇవ్వకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం పనులు జరగలేదని కళ్ళ ముందు కనిపిస్తున్న సత్యం అన్నారు. దీనికి నేను ప్రత్యక్ష సాక్షిని అన్నారు. కోర్టు అడిగిన ప్రశ్నలకు అధికారుల వద్ద ఏ సమాధానం లేదన్నారు. ఇప్పుడు కొత్తగా మరో జెడ్ఎస్ఐ రిపోర్టు కూడా జత చేయాలని కోర్టు కోరడం జరిగిందన్నారు. నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం ఇందులో స్పష్టంగా ఉందని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తేనే ఈ రోడ్డు పనులు జరుగుతాయి అన్నారు. ఇన్ని సమస్యలున్న రోడ్డు ఈనెల 16నే మనకు అన్ని క్లియరెన్స్ నువ్వ వస్తాయని, రహదారి పనులు ప్రారంభిస్తామని చెప్పిన అధికారులు, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఎలా చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా ఈ రోడ్డు పనులు జరిగే వరకు ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు దేశంలో అంజనేయులు నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, విఘ్నేష్ గౌడ్, బెగరి నర్సింహులు, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు అంజన్ గౌడ్, రాజు, మాధవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి, నరహరి రెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి రవీందర్, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఆరిఫ్, మండల నాయకులు కృష్ణ, మాధవ్ గౌడ్, తోట శేఖర్, మాధవ రెడ్డి, మాణిక్య రెడ్డి, మహేందర్, ఎల్లయ్య, రాజు, రాఘవేందర్ రెడ్డి, రామ్ ప్రసాద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.




# మహిళల ఆరోగ్యమే.. సమాజ భవిష్యత్తు

శారదా రెడ్డి, చైర్మన్ సిద్ధార్థ రెడ్డిల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యంగా శానిటరీ ప్యాడ్స్ వినియోగం, సర్వైకల్ క్యాన్సర్ నివారణ మరియు శరీర శుభ్రత వంటి కీలక అంశాలపై గ్రామీణ ప్రాంత మహిళలకు, యువతకు అవగాహన కల్పించారు.

కళాశాల ఫౌండర్ సెక్రటరీ డాక్టర్. అరిమంద విజయ శారదా రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కేవలం వారి వ్యక్తిగత శ్రేయస్సుకు మాత్రమే కాదు, అది కుటుంబ ఆరోగ్యం, సమాజ అభివృద్ధికి కీలకమైనదిగా మారిందనీ, శుభ్రత ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు పౌష్టికాహారం ద్వారా మన సమాజంలో ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించగలరని, ప్రతి మహిళకు ఈ చైతన్యం చేరువ కావాలి అని సూచించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ అరిమంద ప్రీతి రెడ్డి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్రమం తప్పకుండా స్మియర్ టెస్టులు చేయించుకోవడం, వ్యాక్సిన్ తీసుకోవడం తప్పని సరిగ చ్చెయ్యాలని, ప్రతి ఇంటిలో ఆరోగ్య చైతన్యం ఉంటే సమాజం సత్వరమే అభివృద్ధి చెందుతుందనీ, మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (ఉప్పల్, కుత్బుల్లాపూర్) పాఠశాల విద్యార్థులకు, 1200 మంది కళాశాల విద్యార్తినిలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని గోధుమకుంట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు,అంగన్ వాడిలో గర్భిణీ మహిళలకు ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యత గూర్చి వివరించారు.

అంతేకాకుండా, విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ సరైన వినియోగ పద్ధతులు, శరీర శుభ్రత,గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌లపై తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామీణ మహిళల ఆరోగ్య సమస్యలపై చర్చించి వారికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ, ఇంజినీరింగ్ మరియు డిప్లొమా కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్‌లు, డాక్టర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్, బిజెపి శ్రేణులు

**రాజేంద్రనగర్, డిసెంబర్16(జనంసాక్షి)**
అభివృద్ధి సంక్షేమ పథకాలలో బీఆర్ఎస్ పార్టీ లేని లోటు ఏ పార్టీ తీర్చలేదని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌కి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డిల సమక్షంలో మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె నాయకులు కార్యకర్తలకు గులాబీ పండగ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజా శ్రేయస్సు కోసం పోరాడుతున్న మాజీ సీఎం కేసీఆర్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు గత భారాస ప్రభుత్వంలో పాలన గాడిలో కొనసాగుతు ండేదని, ఒక సంవత్సరం కాంగ్రెస్ పాలన పూర్తిగా గాడి తప్పి అదః పాతాళనికి చేరిందఆరోపించారు.ఈ కార్యక్రమంలో భగవాన్ దాస్, రత్నం, ఉప్పల్, శ్రీను, కార్తీక్ ముదిరాజ్, ఆనంద్, లక్ష్మణ్, సంతోష్, విజయ్, నజీబ్, ఫెరోజ్, రాజు, లోకేష్, రిషి, వేదాంత, వినోద్‌లు పార్టీలో చేరారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని, మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్‌లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ ను సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో అమలు జరిగేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శిల్పా ఫ్లైఓవర్ పనుల వేగం పెంచండి

## గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోలాల్ పరిధిలో చేపట్టిన శిల్పా ఫ్లైఓవర్ రెండో దశ నిర్మాణ పనులలో మరింత వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో కలిసి సోమవారం ఆయన ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా స్లాబ్‌లు సహా అనుసంధానమైన పనులు జాప్యంలేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జోనల్ కమీషనర్, ప్రాజెక్టు అధికారులతో కలిసి కమీషనర్ పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితోపాటు సర్వీసు రోడ్డు నిర్మాణం, ఆస్థుల సేకరణ అంశాలను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి కమీషనర్‌కు వివరించారు. హెచ్ఎండబ్ల్యుఎస్ బ్యాలెన్స్ యుటిలిటీ షిఫ్ట్‌కు చర్యలు తీసుకోవాలని, సంబంధిత విభాగం అధికారులతో సమన్వయాన్ని ఏర్పరచుకొని సర్వీస్ రోడ్డు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పియర్స్ క్యాప్, డెక్ స్లాబ్ కాస్టింగ్ నిర్మాణ పనుల వేగం చేయాలని, సర్వీసు రోడ్డు పనులకు ఆటంకంగా ఉన్న ఆస్థుల సేకరణను చేపట్టాలని ఆదేశించారు. గచ్చిబౌలి కూడలిని మరింత విస్తరించటం ద్వారా ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డుగా ఉన్న కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కమీషనర్ స్పష్టం చేసారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిఇ దేవానంద్, డిసి ముకుందరెడ్డి, సిపి శ్యాంకుమార్, రోడ్ వైడనింగ్ అధికారి రవీందర్, ఏసిపి వెంకటరమణ, ఈఈ మల్లిఖార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# భాగ్యలత సాయి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

**హయత్ నగర్, (జనం సాక్షి) :**
హయత్ నగర్ డివిజన్లోని భాగ్యలత సాయి కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, శానిటేషన్ జవాన్ యాదయ్య తో కలిసి కాలనీ పరిసరాలు పరిశీలించారు. కాలనీలో ఉడ్చిన చెత్తా, చెదారాన్ని వెంటనే ఎప్పటికప్పుడు తొలగించాలని జవాన్ యాదయ్య కి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



చౌడపూర్ : అసెంబ్లీ ముట్టడి సందర్భంగా దళిత బంధు సాధన సమితి జిల్లా కోకన్వీనర్ పరిగి అశోక్ చౌడపూర్ కుల్కచర్ల పోలీసులు ఈ సందర్భంగా ముందస్తు అరెస్ట్ చేసి వ్యక్తిగత కూచికత్తుపై విడుదల చేయడం జరిగింది.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజలకు ఆదర్శం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అండ్రూ.



**మొయినాబాద్, డిసెంబర్ 16 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం లో ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి అండ్రూ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అజీజ్నగర్లో ఆయన కాంగ్రెస్ నాయకులు, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగరి మల్లేష్, మొయినాబాద్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మక్బూల్తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆండ్రూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పాలన ప్రజలకు ఆదర్శంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మహిళలు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ ఎంతో అందుతున్నాయన్నారు. అదే విధంగా చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తు మనన్నలు పొందిందని మొన్న జరిగిన చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గురుకులాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలపడం అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమోహం అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మొయినాబాద్ మండలం నుంచి ఎస్సీ రిజర్వేషన్ అవకాశం వస్తే జెడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్కు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

# సబ్కా మాలిక్ ఏక్‌హై

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**నవాబుపేట, డిసెంబర్ 16 (జనంసాక్షి):**సబ్కా మాలిక్ ఏక్ హై అనే సాయిబాబా సందేశాన్ని ప్రజలకు బలంగా ప్రచారం చేసి సాయినాథుని సేవలో నిమగ్నం అవ్వాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు వికారాబాద్ జిల్లాలోని ఎల్లా కొండ మహ టాబు ఖాన్ గూడెం రామ శివార్లో సాయిధమం ఆశ్రమంలో ప్రతిష్టించిన సాయి బాబా విగ్రహ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవదూతున్న తన ఇష్టాదైవాన్ని పూజించాలని అలాంటప్పుడే మనసు ప్రశాంతంగా ఉల్లాసంగా గడుపుతారని ఆయన సూచించారు ఆలయ నిర్మాణ దాత సాయి జామం ఆశ్రమం చైర్మన్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డినీ ఆయన అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో వెంకట్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అతిథులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం శాలువాలతో పూల బొకేలకు అతిథులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎల్లకొండ మాజీ సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు రావు గారి



వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ రాథోడ్, వైఫ్ చైర్మన్ బల్వంత్ రెడ్డి చిట్టేపు మల్లారెడ్డి కందాడ నాగిరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని మంచాల మండలం కాంగ్రెస్ కమిటీ తీర్మానం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండె మోని జయమ్మ

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (జనంసాక్షి):**మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడువింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో జరిగింది ఈ కార్యక్రమంలో మంచాల మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు గునమోని జయమ్మ. సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి హజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కొన్ని గ్రామాల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులో అన్యాయం జరిగింది వాస్తవం అని అన్నారు ఇప్పట్టి నుండి అలాంటి సమస్యలు తలెత్తకుండా అందరం కలిసికట్టుగా ఉండి ఎలాంటి పదవులు రావాలన్న మండలం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల కమిటీ తీర్మానం చేసిన వారికే పదవులు వచ్చేలా చూస్తామని అన్నారు .ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి సీనియర్ నాయకుడికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు .మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యర్తలు అందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఇప్పట్టీ నుండే ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం కావాలి అని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్నికైన కొర్ర పాండు నాయక్ ను మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలం అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు, మంచాల మండలం సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, మంచాలా మండలం మహిళా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి ,మహిళా జిల్లా నాయకురాలు కల్పన , మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి , మంచాల మండలం మాజీ కోఆప్షన్ నెంబర్ యండి వాజిద్ ,మాజీ మండలం అధ్యక్షుడు గుండె మోని మల్లేష్, నోముల మాజీ ఎంపిటిసి జయనందం, మాజీ సర్పంచ్ లు మోతీ రాం నాయక్ , జిల మోని సత్తయ్య , సపవట్ శ్రీధర్ నాయక్ , వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలి

- మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కవల్లి స్వరూప శ్రీనివాస్

**యాచారం డిసెంబర్ 16 (జనంసాక్షి) :**తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించి ఆదుకోవాలని మేడవల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కప ల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో అమే మాట్లాడుతూ ప్రభు త్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిం చారు. ఇందిరమ్మ కమిటి లను కూడా గ్రామాల్లో వేశారు నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అమె కోరారు. ఒకే ఇంట్లో ముగ్గురు, నల్గురు అన్నదమ్ములున్నారు. పెండ్లిలు అయి కావురం చేస్తున్నా రు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు న్నారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని అన్నారు. ఇంటి స్థలం సైతం కెటాయించి ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్న వారవుతారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉం దని అన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని అమే కోరారు.



# తాండూరు మున్సిపాలిటీ జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- తాండూరు మున్సిపల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు సిద్ధం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, డిసెంబర్ 16(జనంసాక్షి):** తాండూర్ మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 480 కోట్ల అంచనా విలువతో ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రణాళికలు ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపేందుకుసోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, సంబంధిత అధికారులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. మున్సిపాలిటీ అంటేనే మురికి, చెత్తకు పర్యాయ పదంగా మారిందని తెలిపారు. మున్సిపల్ రూపురేకలుమాపేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



# జోనల్ కమీషనర్‌ను కలిసిన కార్పొరేటర్

**నాచారం,(జనంసాక్షి):**నాచారం డివిజన్‌లోని పలు సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరు కోరుతూ ఎల్.బి. నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతి పత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్. అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు అయిన 64 లక్షల నిధులు కన్సెల్ అవ్వగా, బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని తిరిగి నిధులు మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ తక్షణమే మంజూరు చేయటం జరిగింది. రం రెడ్డి నగర్ లోని వర్షపు నీటి సమస్య పరిష్కారానికి, అలాగే ఇదివరకు ఇఎస్ఐ హాస్పిటల్ లో నుండి ఉన్న నాలా స్థానం లో పైపులైన్ వేయించాలని, రాఘవేంద్ర నగర్ ,అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ,ఇంద్రానగర్ ,రవీంద్ర నగర్, వైపు ప్రజలకు ఒక పార్కు , ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.



## బంజారా కాలనీవాసుల సమస్యను త్వరలో

# పరిష్కరిస్తా కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్,(జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని బంజారా కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో సరిపడా విద్యుత్ స్తంభాలు, దీపాలు లేకపోవడంతో రాత్రి వేళలో చిన్నపిల్లలు, మహిళలు ఇళ్లలో నుంచి బయటకు రావటానికి భయపడుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి బంజారా కాలనీలో వీలైనంత త్వరగా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ బాలు నాయక్, కాలనీ వాసులు మోహన్, భగవాను, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ సభ్యత్వాన్ని ప్రారంభించిన

# జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి

**శంషాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి)** :భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వని శంషాబాద్ మున్సిపాల్ పరిధిలోని కొత్వాల గూడాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి మండల కార్యదర్శి నర్రా గిరి సోమవారం ప్రారంభించారు.పార్టీ సభ్యులకు జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ దేశంలో బడుగు బలహీనవర్గాల పక్షాన పోరాడుతుంది. ఎర్రజెండా లేకపోతే దేశంలో దోపిడీదారుల ఆగడాలు అరాచకాలు పేట్రేగి పోతాయని తెలిపారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని 2024 డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 సంవత్సరాల వసంతంలోకి అడుగుపెట్టడం గొప్ప చరిత్రన్నారు. సిపిఐ పార్టీలో సభ్యత్వం తీసుకొని ప్రజా పోరాటాలకు జీవం పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, అన్నెపు ప్రభు,నరేష్ నాయక్, రాము, సురేష్, భాస్కర్, మల్లేష్, సుధాకర్, శ్యామ్, కృష్ణ, సందీప్ పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మహా పాడి పూజ

**బషీరాబాద్,(జనంసాక్షి):** బషీ రాబాద్ మండల కేంద్రంలో సోమ వారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పాడి పూజ గురు స్వాములు రాకేష్ మహారాజ్ స్వామి,మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు ఆధ్వర్యంలో మహా పాడి పూజ నిర్వహించారు.ఈ సందర్భంలో గురు స్వాములు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు మాలలు ధరించి నలబై ఒక్కరోజు దీక్షను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిలు గౌడ్ గురు స్వామి,రాకేష్ మహారాజ్,గురు స్వామిలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్లో విద్యార్థులకు ఎలుకల కాటు

- గుట్టుచప్పుడు కాకుండా వైద్యం అందించిన ప్రిన్సిపాల్ మహాలక్ష్మి
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరని, విద్యార్థి సంఘాలు తల్లి తండ్రుల ఆరోపణ

**కీసర , డిసెంబర్ 16(జనంసాక్షి):** కీసర మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్లో ఎలుకల స్వైర వివరం చేస్తున్నాయి, విద్యార్థులు రాత్రి నిద్రించే సమయంలో విద్యార్థులను ఎలుకలు కరిశాయనీ విషయం తెలుసుకున్న సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా కీసర ప్రభుత్వ హాస్పిటల్‌లో విద్యార్థులకు వైద్యం అందించిన గురుకుల సిబ్బంది. విషయం బయటకు పొక్కకుండా హాస్టల్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి , అధ్యాపకులు చికిత్స అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ప్రిన్సిపల్ మహాలక్ష్మి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని సోమవారం పలువురు విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే కీసర గురుకుల పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు ఆదివారం అర్ధరాత్రి ఎలుకలు కరిశాయనీ సమాచారం అందుకున్న హాస్టల్స్ సిబ్బంది, ప్రిన్సిపల్ మహాలక్ష్మి గుట్టు చప్పుడు కాకుండా విద్యార్థులను కీసర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం.



దీనితో మీడియా సోమవారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల ప్రిన్సిపల్ మహాలక్ష్మి నీ వివరణ కోరగా. విద్యార్థులకు దుదుర్లు, దురదలు వచ్చాయని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి తెలిపారు. ఎలుకలు కరిశాయి అనడంలో నిజం లేదన్నారు, తప్పుడు సమాచారం నమ్మవద్దని తెలిపారు.

# హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్





**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి డిసెంబర్ 16 (జనంసాక్షి):** మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ పరిసరప్రాంతాలకు గంజాయిని అక్రమ రవాణా చేసి విక్రయిస్తున్న ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎల్బీనగర్ ఎస్ఓటీ, మీర్ పేట పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను రిమాండ్ తరలించారు. సోమవారం ఎల్బీనగర్‌లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన మంగీలాల్ (21), మంగీలాల్ డాక (25), బీరా రామ్ (25) రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్‌లోని అశోక్ రెడ్డి కాలనీలో ఉంటూ వివిధ పనులు చేస్తూ నివసిస్తున్నారు. వీరికి మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అలియాస్ మోహన్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. సులభంగా డబ్బులు సంపాదించడానికి డ్రగ్స్ విక్రయించాలని నిర్ణయించారు. పింటూ తాను మధ్యప్రదేశ్ నుంచి గంజాయి తెచ్చి ఇస్తానని మీరు ముగ్గురు కలిసి హైదరాబాద్ లో విక్రయించాలని ఒప్పందం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ఎస్ఓటీ, మీర్ పేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 53 కిలోల గంజాయి పట్టుకున్నారు. ఈ గంజాయి నుండి హెరాయిన్ నుంచి ప్రత్యేకంగా పాప్పి స్ట్రా అనే మత్తు పదార్థాన్ని తయారు చేయడానికి వినియోగిస్తారని సీపీ సుధీర్ బాబు తెలిపారు. 53 కిలోల గంజాయి విలువ మార్కెట్లో రూ. 1. 25 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ డిసిపి మురళీధర్, అడిషనల్ డీసీపీ షాకీర్ హుస్సేన్, ఇన్స్ పెక్టర్ లు భాస్కర్ రెడ్డి, ముదసిర్ ఆలీ, మీర్ పేట ఇన్స్ పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి డిసెంబర్ 16 (జనంసాక్షి):** వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారు పని చోట ర్యాంపులు, కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహాచారి మాట్లాడుతూ అన్ని కార్యాలయాలలో వారికి వసతులు కల్పించాలని, అదే విధంగా సదరం సర్టిఫికేట్ ల జారీలో జాప్యం జరగకుండా చూడాలని పిడి డీఆర్డీఏను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘల సభ్యులు,వికలాంగులు తదితరులు పాల్గొన్నారు

## రెండు బైకులు ఢీ వ్యక్తి స్పాట్ డేడ్



**బొంరాస్ పేట,(జనంసాక్షి):** రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన దుద్యాల గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల గ్రామానికి చెందిన నీరటి బుగ్గప్ప(28) దుద్యాల గేటు నుండి దుద్యాల గ్రామానికి వస్తుండగా జాఫర్ సాబ్ పొలం దగ్గర ఇదే గ్రామానికి చెందిన గుండ్లపల్లి నర్సింలు అతివేగంగా బైకు నడిపి బుగ్గప్ప బైకును ఢీకొనడంతో బుగ్గప్ప అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుని తల్లి నీరటి రుక్కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# అన్ని వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

- నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రా రెడ్డి



**కీసర , డిసెంబర్ 16(జనంసాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 19, 20 లలోని మున్సిపల్ సాధారణ నిధులు రూపాయలు 15 లక్షలతో చేపట్టుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి పాటు పాడుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్ , స్థానిక కౌన్సిలర్లు సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేశ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై శిధిలాల వ్యర్థ పారబోతపై జరిమానా



**రాజేంద్రనగర్,డిసెంబర్16(జనంసాక్షి):** రహదారుల వెంబడి నిర్మాణాల వ్యర్థాలను పారపోస్తే చట్ట ప్రకారం భారీ జరిమానాలు విధిస్తామని జిహెచ్ఎంసి ఉప కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. హెచ్ఎంసి సెక్షన్‌ల ప్రకారం నేరం చట్టం,1955 చట్టంలోని 674 ప్రకారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శంషాబాద్ రోడ్డు ప్రధాన రహదారిలో శిథిల నిర్మాణ వ్యర్థా లను పారపోసినందుకు గాను సదరు యజమాని అశ్విని కుమార్ అగర్వాల్ కు ఉప కమిషనర్ రూ.10 వేల జరిమానా విధించారు.

# గ్రూప్-XX పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్




**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి(జనంసాక్షి):** గ్రూప్-II పరీక్షలు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని శ్రీ చైతన్య పాఠశాల నందు నిర్వహిస్తున్న గ్రూప్-II పరీక్షా కేంద్రాన్ని పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను, పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

### పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో

# అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**తాండూరు(జనంసాక్షి):** గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తాండూరు పట్టణంలోని భాష్యం జూనియర్ కళాశాల, సెంట్ మార్ఫ్స్ ఉన్నత పాఠశాల, సెంట్ మార్ఫ్స్ జూబిలీ పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.